# Question Paper Solution

2023

aglasem.com

| | | |
|---|---|---|
| | **MARKING SCHEME 2022- 2023** | |
| | **CLASS X (089) - TELUGU TELANGANA** | |
| | 10 వ తరగతి - ద్వితీయ భాష -తెలుగు తెలంగాణ- ప్రశ్న పత్రము -మూల్యాంకన దర్శిని<br>విభాగము- ఎ (అవగాహన ప్రతిస్పందన)- 5 మార్కులు<br>భాగము- బి (స్వీయ రచన)- 8 మార్కులు<br>విభాగము- సి (వ్యాకరణము)- 35 మార్కులు<br>విభాగము- డి (సాహిత్యము)- 32 మార్కులు | |
| | <u>సూచనలు</u> | |
| 1. | ఈ ప్రశ్న పత్రంలో ఎ, బి, సి మరియు డి విభాగాలు ఉన్నాయి.అన్ని విభాగాల ప్రశ్నలకుసమాధానాలు రాయాలి. | |
| 2. | ఎ - విభాగంలో ఒక ప్రశ్న అంతర్గత ప్రశ్నలతో ఉంది.ఒకదానికి జవాబు రాయాలి. | |
| 3. | బి- విభాగంలో రెండు ప్రశ్నలు ఉన్నాయి.రెండవ ప్రశ్న లేఖ.ఇది తప్పనిసరిగా రాయాలి. మూడవ ప్రశ్న అంతర్గత ఎంపికతో రెండు ప్రశ్నలను(దినచర్య,వార్తా నివేదిక) కలిగి ఉంది.ఒక దానికి జవాబు రాయాలి. | |
| 4. | సి- విభాగంలో అంతర్గత ఎంపికతో 9 ప్రశ్నలు ఉన్నాయి. ( 4 నుండి 12 వరకు )మొత్తం తొమ్మిది ప్రశ్నలకు జవాబులు రాయాలి. | |
| 5. | డి-విభాగంలో అంతర్గత ఎంపికతో ఆరు ప్రశ్నలు ఉన్నాయి. 13 నుండి 18 వరకు ఆరు ప్రశ్నలకు జవాబులు రాయాలి. | |
| 6. | అక్షర దోషాలు, భావ దోషాలు, వాక్య నిర్మాణం వంటివి దృష్టిలో ఉంచుకొని మూల్యాంకనం చేయాలి. | |
| 7. | ప్రతి ప్రశ్న వద్ద సూచనలు ఇవ్వబడ్డాయి. వాటిని తప్పక అనుసరించాలి. | |
| 8. | అక్షర దోషాలకు , వాక్య దోషాలకు, భావ దోషాలకు మార్కులు తీయవలెను. | |
| 9. | పైన పేర్కొన్న ఎనిమిదవ సూచన ప్రధానంగా ప్రశ్న జవాబులు, రచనా ప్రక్రియలలో మాత్రమే పాటించవలెను. | |
| 10. | ప్రతిపదార్థములో అన్వయం ప్రకారము అన్ని పదాలకు సరైన అర్థాలు రాస్తేనే పూర్తి మార్కులు ఇవ్వాలి. | |
| 11. | సంక్షిప్త జవాబుల విషయంలో ఈ దోషాలు మొత్తంగా అర మార్కుకు మించి తీయరాదు. | |
| 12. | వ్యాస రూప సమాధాన ప్రశ్నలలో దోషాలకు మొత్తంగా ఒక మార్కు మించి తీయరాదు. | |
| 13. | 1 నుండి 12 వరకు గల ప్రశ్నలలో విద్యార్థులు ఆప్షన్ సరిగా రాసి ,దానికి సంబంధించిన సమాధానానికి బదులుగా వేరొక సమాధానం రాసినా లేదా సమాధానం సరిగా రాసి ,ఆప్షన్ మరొకటి రాసినా సరియైన దానిని పరిగణన లోనికి తీసుకొనవలెను. ఉదాహరణకు I .1 కింది వానిలో జాతీయ పండుగ కానిది ఏది? ఈ ప్రశ్నకు సరైన సమాధానం (సి) సంక్రాంతి. విద్యార్థులు ( సి ) రాసి వేరొక సమాధానం రాసినా లేదా సంక్రాంతి రాసి, ఎ బి ,డి లలో ఏది రాసిన మార్కులు ఇవ్వవచ్చు. | |

| | | |
|---|---|---|
| | విభాగం - ఎ | |
| 1. | కింది గద్యాంశాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి | 5×1=5 |
| | I. ( C )సంక్రాంతి | |
| | II. ( B )అలహాబాద్ | |
| | III. ( C )ఉత్సాహాన్ని, ఆనందాన్ని కలిగించడానికి | |
| | IV. ( B )జవహర్ లాల్ నెహ్రూ | |
| | V. ( D )బాల్య దశ | |
| | **లేదా (OR)** | |
| | I. (C)విజయనగరం | |
| | II. (C)గ్రాంథిక భాషా వాదులు | |
| | III. (A)గిడుగు రామమూర్తి | |
| | IV. (D)1969 | |
| | V. (D)వెంకమాంబ | |
| | విభాగం - బి (రచనా ప్రక్రియలు) | |
| 2. | కింద సూచించిన విధంగా పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి.(లేఖ-తప్పనిసరిగా రాయవలసిన ప్రశ్న). | 1×4=4 |
| | వ్యక్తిగత లేఖ | |

| | |
|---|---|
| లేఖన చిహ్నములు | 2 మార్కులు |
| విషయ వ్యక్తీకరణ | 2 మార్కులు |
| లేఖన చిహ్నములు | |
| తేదీ,స్థలము | 1/2 మార్కు |
| సంబోధనా వాక్యం | 1/2 మార్కు |
| చేవ్రాలు ( వ్రాయుచున్నవారిది) | 1/2 మార్కు |
| చేరవలసిన వారి చిరునామా | 1/2 మార్కు |
| విషయ వివరణ | 2మార్కులు |

తేదీ:

స్థలం :నల్గొండ

ప్రియమైన స్నేహితురాలు సునీతకు,

నీ స్నేహితురాలు ప్రణవి రాయునది. నేను ఇక్కడ క్షేమం.నువ్వు క్షేమమని తలుస్తాను. నేను బాగా చదువుతున్నాను. నువ్వు ఎలా చదువుతున్నావు? ఈ లేఖలో నేను మా పాఠశాలలో జరిగిన తెలుగు భాషా దినోత్సవ వేడుకలను గురించి రాయబోతున్నాను.

| | | |
|---|---|---|
| | మా పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.కాళోజి నారాయణరావు గారి జన్మదినమైన సెప్టెంబర్ 9వ తేదీన తెలుగు భాషా దినోత్సవాన్ని మా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి వచ్చిన విశిష్ట అతిథులంతా తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలుపుతూ ఉపన్యసించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ గారు తెలుగును 'దేశభాషలందు తెలుగు లెస్స' అని 'ఇటాలియన్ అఫ్ ది ఈస్ట్' అని, ఇది సంగీతానికి అనువైన భాష అని,మనది అజంత భాష అని తెలుగు భాష గొప్పదనాన్ని సోదాహరణంగా వివరించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులమంతా కలిసి తెలుగు భాష గొప్పదనాన్ని చాటే కవుల, కావ్యాల వైభవాన్ని తెలిపే చిత్రాల ద్వారా ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశాము. తెలుగు భాష గొప్పదనాన్ని, విశిష్టతను, వైభవాన్ని విద్యార్థులందరూ తెలుసుకునేందుకు నిర్వహించిన ప్రశ్నోత్తర మాలిక, వక్తృత్వపు పోటీ, వ్యాసరచన పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు. నేను కూడా వక్తృత్వపు పోటీలో పాల్గొని ప్రథమ బహుమతిని పొందాను.ఈ ఉత్సవాల ద్వారా విద్యార్థులంతా ఎన్నో విషయాలు తెలుసుకున్నారు.<br><br>మీ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవవేడుకలను ఎలా నిర్వహించారో తెలుపుతూ లేఖ రాయి.మీ అమ్మగారికి ,నాన్నగారికి నా నమస్కారాలు తెలియజేయి.<br><br>ఇట్లు,<br>నీ మిత్రురాలు,<br>ప్రణవి.<br><br>చిరునామా:<br>సునీత,<br>పదవ తరగతి,<br>ఎ -విభాగము,<br>బాలికోన్నత పాఠశాల, ఆదిలాబాద్,<br>తెలంగాణ<br>సూచన :ఇది నమూనా గా ఇవ్వబడిన లేఖ మాత్రమే. విద్యార్థులు చక్కగా తమ భావాలను వ్యక్తం చేస్తూ లేఖన చిహ్నాలను పాటిస్తూ రాసినట్లయితే పూర్తి మార్కులు ఇవ్వవచ్చు. | |
| 3. | క్రింది ప్రక్రియలలో ఒక దానికి 100 పదాలలో జవాబు రాయండి. | 1×4=4 |
| | I. దినచర్య:<br><table><tr><td>తేదీ ,వారం పేరు రాసినందుకు:</td><td>1/2 మార్కు</td></tr><tr><td>సమయం రాసినందుకు :</td><td>1/2 మార్కు</td></tr><tr><td>విషయ వివరణ, భాష, విరామ చిహ్నాలు, వాక్యాల అమరిక, అంశానికి తగిన భావ ప్రకటన :</td><td>3 మార్కులు.</td></tr></table> | |
| | తేది: 2-6- 2022<br>వారం పేరు:<br>సమయం: రాత్రి 9 గంటలు | |

ఈరోజు నాకు చాలా  సంతోషంగా ఉంది. నా జీవితంలో మరుపురాని రోజు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వక్తృత్వపు పోటీలలో ప్రథమ బహుమతిని గెలుచుకున్నాను. ప్రధానోపాధ్యాయిని నా పేరు ప్రకటించగానే, నాకు గాలిలో తేలినట్లుగా అనిపించింది.ఇంత ఆనందం ఇంతకుముందు ఎన్నడూ పొందలేదు. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అందరూ నన్ను ఎంతగానో అభినందించారు. అందరూ నన్ను అభినందిస్తుంటే నాకు చాలా ఆనందంగా, గర్వంగా అనిపించింది. నిజానికి దీనికి కారణం మా అమ్మానాన్నలు ,మా తెలుగు ఉపాధ్యాయుడు గారు ఇచ్చిన ప్రోత్సాహం. ఈ విషయం అమ్మానాన్నలకి చెప్పగానే వారు ఎంతో సంతోషంతో నన్ను కౌగలించుకున్నారు.అమ్మయితే బంధువులందరికీ ఫోను చేసి మరీ ఈ విషయాన్ని తెలిపింది. అందరూ నన్ను మెచ్చుకుంటుంటే అమ్మానాన్నల కళ్ళల్లో చెప్పనలవి కాని ఆనందం. ఇలాగే బహుమతులు పొందుతూ,అమ్మానాన్నలని సంతోష పెట్టాలని అనుకుంటూ నిద్రపోయాను.

- **సంతోష్.**

II. వార్తా నివేదిక:

| | |
|---|---|
| శీర్షిక వ్రాసినందుకు | 1/2 మార్కు |
| ఊరు పేరు, తేదీ రాసినందుకు | 1/2 మార్కు |
| విషయ వ్యక్తీకరణకు | 3   మార్కులు. |

ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు- ప్రజల ధర్నా

తేదీ,

ప్రదేశము:

నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి.   నిత్యావసర వస్తువులను అధిక ధరలకు కొనుగోలు చేయలేక సామాన్యులు   అష్టకష్టాలు పడుతున్నారు. సామాన్యుల కష్టాలను అర్థం చేసుకొని నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించమని ప్రభుత్వాన్ని కోరుతూ, ప్రజలంతా సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు.  ప్రజల ఆకలి కేకలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఏ విధమైన సంక్షేమ చర్యలు చేపట్టడం లేదని, ప్రజా సంక్షేమం  పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ప్రజలంతా గగ్గోలు పెట్టారు.దిగువ మధ్య తరగతి ప్రజలు, పేదలు ఒకపూట కూడా తినడానికి లేక పస్తులు పడుకుంటున్నారు.ప్రజల అవస్థను అర్థం చేసుకొని,  కనీస నిత్యావసరాలైన బియ్యం,పప్పు ,ఉప్పు కూరగాయల ధరలను తగ్గించడానికి తక్షణ చర్యలు చేపట్టవల్సిందిగా కోరుతూ ప్రజలు  తమ, తమ విన్నపాలను లేఖల ద్వారా ప్రభుత్వాధికారులకు తెలియజేశారు. ఈ వార్తను వెంటనే ప్రచురించి పత్రికా సంపాదకుడుగా మీ బాధ్యతను నిర్వహిస్తారని భావిస్తున్నాను.

పేరు...

సూచన :ఇచ్చిన ఆధార పదాలను ఉపయోగిస్తూ వార్తా నివేదిక  సరిగ్గా రాసిన విద్యార్థులకు పూర్తి మార్కులు ఇవ్వవచ్చు.

| | | |
|---|---|---|
| | విభాగం - సి | |
| 4. | సంధులకు చెందిన కింది వానిలో ఏవైనా నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. | 4×1=4 |
| | I. (A) ఈ ప్రశ్నకు ఏ సమాధానం రాసిన మార్కులు ఇవ్వ వచ్చు | |
| | II. (D)సరసము + మాట | |
| | III. (C)కచటతప | |
| | IV. (D)తల్లిదండ్రులు | |
| | V. (B)ధీరురాలు | |
| 5. | సమాసాలకు చెందిన కిందివానిలో ఏవైనా నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. | 4×1=4 |
| | I. (C)బహువ్రీహి సమాసం | |
| | II. (B)ద్వంద్వ సమాసం | |
| | III. (B)షట్చక్రవర్తులు | |
| | IV. (C)బహువ్రీహి సమాసం | |
| | V. (C)సహస్ర సంఖ్య గల అక్షులు | |
| 6. | కింది పద్య పాదానికి విభజన గణ విభజన చేసి, దాని దిగువ నీయబడిన వానిలో ఏవైనా నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. | 4×1=4 |
| | I. (D)సభరనమయవ | |
| | II. (C)మత్తేభం | |
| | III. (D)14 | |
| | IV. (B)20 | |
| | V. (B)ఉత్పలమాల | |
| 7. | అలంకారాలకు చెందిన కింది వానిలో ఏవైనా నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. | 4×1=4 |
| | I. (B)అతిశయోక్తి అలంకారం | |
| | II. (B)ఉపమేయాన్ని ఉపమానంతో పోల్చడం | |
| | III. (A)యథాసంఖ్యాలంకారం | |
| | IV. (C)పదాలను ఒక క్రమ పద్ధతిలో వాడి, క్రమపద్ధతిలో ఉన్న పదాలతో సమన్వయం చేయడం | |
| | V. (B) ఉపమాలంకారం | |
| 8. | కింది వానిలో రెండు పదాలకు సరైన పర్యాయపదాలను గుర్తించి రాయండి. | 2×2=4 |
| | I. (B)హాలికుడు , సైరికుడు | |
| | II. రెండవ ప్రశ్న లో తప్పు ఉన్నందున విద్యార్థులు ఏ సమాధానం రాసినా మార్కులు ఇవ్వవచ్చు. | |
| | III. (B) చుక్కలు, నక్షత్రాలు | |
| 9. | జాతీయాలకు చెందిన కింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. | 2×2=4 |
| | I. (B)కనులకు ఆనందం కలుగునట్లు | |
| | II. (D)అండదండలు | |
| | III. (B)అంకురార్పణ | |

| | | |
|---|---|---|
| 10. | సామెతలకు చెందిన కింది వానిలో రెండు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. | 2×2=4 |
| | I. (B)ఆరోగ్యమే గొప్ప సంపద | |
| | II. (B)రాజు ఎలా ఉంటే ప్రజలు అలా ఉంటారు. | |
| | III. (B)బుద్ధి మారకపోవడం | |
| 11. | కింది పాఠ్యాంశాలు ఏ ప్రక్రియకు చెందినవో గుర్తించి రాయండి. | 2×1=2 |
| | I. ప్రశ్నకు ఇచ్చిన సమాధానాలు తప్పు ఉన్నందున ఏ సమాధానం రాసిన మార్కు ఇవ్వవచ్చు. | |
| | II. (B) పురాణ ప్రక్రియ | |
| 12. | కింది పరిచిత గద్యాంశం, పరిచిత పద్యాంశాలలో ఒకదానిని ఎన్నుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు గుర్తించి రాయండి. | 5×1=5 |
| | I. (B)పొన్నిగంటి తెలగన | |
| | II. (B)మహబూబ్ నగర్ | |
| | III. (B)మహమ్మద్ కులి కుతుబ్ షా | |
| | IV. (D)ఇబ్రహీం కుతుబ్ షా | |
| | V. (C)ఆదిరాజు వీరభద్రరావు | |
| | లేదా (OR) | |
| | I. (C)దానశీలము | |
| | II. (D)కీర్తి | |
| | III. (B)యుద్ధం | |
| | IV. (B)భూదేవి | |
| | V. (D)పైవన్నీ | |
| | **విభాగం- డి( సాహిత్యము)** | |
| 13. | కింది వానిలో మూడు ప్రశ్నలకు 3 ,4 వాక్యాల్లో జవాబు రాయండి.( నాలుగు ఇవ్వబడ్డాయి ,మూడు రాయాలి) | 3×2=6 |
| | విషయ వివరణ – 1మార్కు; భాష ,శైలి – 1/2మార్కు; అక్షర దోషాలు – 1/2మార్కు | |
| | I. పూర్వం ఎందరో రాజులు ఉన్నారు. వారికి రాజ్యాలు ఉన్నాయి. వారు ధన ధాన్య సంపదలు కూడా పెట్టారు,వారు మరణించినప్పుడు పరలోకానికి వెళుతూ ,తాము సంపాదించిన ధనాన్ని మూటలు కట్టుకొని తమ వెంట వారు తీసుకెళ్లలేదు. ఎవరు తమ సంపాదించిన సిరిసంపదలను చని పోతూ కూడా తమ వెంట తీసుకు వెళ్ళ లేదు. సంపదలు శాశ్వతం కావని ,వారు సంపాదించిన కీర్తి ప్రతిష్టలే శాశ్వతంగా నిలుస్తాయనీ బలి చక్రవర్తి మాటల్లోని ఆంతర్యం. | |
| | II. నగరాల్లో ప్రజలు సుఖంగా జీవిస్తూ ఉంటారని భ్రాంతిపడే పల్లె ప్రజలకు, పట్టణాల్లో ఎన్నో అసౌకర్యాలు ఉంటాయని ,పేద, మధ్యతరగతి ప్రజలకు నగర జీవనం, సమస్యల వలయం అని చెప్పడమే కవి ఆంతర్యం. | |

| | |
|---|---|
| విషయ వివరణ | 1మార్కు |
| భాష ,శైలి | 1/2మార్కు |
| అక్షర దోషాలు | 1/2మార్కు |

| | | | |
|---|---|---|---|
| | | నగర జీవనం పద్మ వ్యూహం లాంటిదనీ, ఒక్కసారి ఆ నగర జీవనం చిక్కుల్లో చిక్కుకుంటే ఆ బంధనాల నుండి  బయటపడడం కష్టమని తెలపడమే,కవి ఉద్దేశం. పల్లెలను వదిలి నగరాలకు వలసలు రావద్దని,పల్లె వాసులకు హితబోధ చేయడమే కవి ఆంతర్యం. | |
| | III. | తన జన్మభూమి కోసం తన తోటి ప్రజల కోసం తన సుఖాన్ని భార్యాబిడ్డలను త్యాగం చేసిన వాడు నిజమైన త్యాగి.  తాము చదివే చదువులు మాని దేశం కోసం సంసారాన్ని తాము సంపాదించే ధనాన్ని, వృత్తులని, విడిచిపెట్టారు. వల్లభ భాయి పటేల్, అల్లూరి సీతారామరాజు వంటి దేశభక్తులు నిజమైన త్యాగులు .పురాణ  కథల్లో చూస్తే  శిబి చక్రవర్తి , రంతిదేవుడు బలి వంటి వారు నిజమైన త్యాగులు. దేశం కోసం, పరోపకారం కోసం, తన ధన ,మాన ,ప్రాణ రాజ్య సుఖాలను విడిచిపెట్టడమే త్యాగుల లక్షణం. | |
| | IV. | పల్లెలలో పాడిపంటలు ఉంటాయి. ప్రజలు కలిసి మెలిసి సుఖశాంతులతో జీవిస్తారు పల్లెలకు రోడ్డు రవాణా సదుపాయాలు విద్య వైద్య సదుపాయాలు ఉండవు. ప్రజలు ఐకమత్యంగా ఉండి కష్టసుఖాల్లో పరస్పరము పాలుపంచుకుంటారు. నగరంలో ఎప్పుడు రణ గొణ ధ్వని ఉంటుంది.నగరంలో ధనవంతులు మంచి భవంతుల్లో నివసిస్తారు కానీ పేదవారు ఇనుప పెట్టెలాంటి ఇరుకు ఇళ్లలో నివసిస్తారు నగరంలో మనుషులు ఒంటరిగా ఎవరి బతుకు వారు బతుకుతారు నగరంలో దారిద్రయం ,ఐశ్వర్యం సమాంతరంగా సాగుతాయి . ఇక్కడ వైద్య విద్య రవాణా సౌకర్యాలే కాక మరెన్నో ఆధునిక సౌకర్యాలు  అందుబాటులో ఉంటాయి. | |
| 14. | | కింది వానిలో రెండు ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి.(మూడు ఇవ్వబడ్డాయి. రెండు రాయాలి.ముఖ్యమైన అంశాలు 2  లేదా 3 ఉంటే పూర్తి మార్కులు ఇవ్వవచ్చు.) | 2×2=4 |

| | |
|---|---|
| విషయ వివరణ | 1మార్కు |
| భాష ,శైలి | 1/2మార్కు |
| అక్షర దోషాలు | 1/2మార్కు |

| | | | |
|---|---|---|---|
| | I. | సామల సదాశివ  గారి రెండవ మనవరాలు లావణ్యకు అప్పుడు నాలుగేళ్లు. సదాశివ గారి మనవ రాళ్ళకు తెలుగురాదు. వారు హిందీ మాట్లాడతారు. వారు కొన్ని తెలుగు మాటలు హిందీలో నుంచి అనువదించుకొని మాట్లాడుతారు. కానీ వారికి తెలుగు వాళ్ళ పలుకుబడి,నుడికారం తెలియదు.అలా నాలుగేళ్లు పూర్తిగా నిండిన ఆయన మనవరాలు లావణ్య" తాత ఇక పాటు ని పాను జర్దా డబ్బీ "!అని ప్రాంతీయ భాషలో మాట్లాడి సదాశివ గారికి వాటిని తెచ్చి ఇచ్చింది .లావణ్య ఇగ పటు అనగా ఇదిగోనండి అని అర్థం వచ్చేలా ఈ ప్రాంతపు తెలుగులో మాట్లాడింది. తీయని ఈ ప్రాంతపు తెలుగు భాష తన చిన్న మనుమరాలికి పట్టుబడినందుకు సదాశివ గారు అబ్బురపడ్డారు. | |
| | II. | సంపాదకీయాల్లోని భాష, శైలి ఆకట్టుకునేలా ఉండాలి.ప్రామాణిక భాషలో, వ్యాఖ్యాన రూపంలో పూర్వాపరాలను పరామర్శించాలి. తక్కువ మాటలు ప్రయోగించాలి. పాఠకులను ఎక్కువగా ఆకట్టుకోవాలి. ఆలోచింపజేయాలి.ఇది అన్ని కాలాలకు వర్తించేలా ఉండాలి. సంపాదకీయా లలో పలుకుబడులు, నానుడులు, జాతీయాలు ప్రయోగించడం కనబడుతుంది.సంపాదకీయ రచన సరళంగా, సూటిగా, నిష్కర్షగా, సాధికారికంగా, సు సులభ గ్రాహ్యంగా ఉండాలి. | |

III. గోల్కొండ పట్టణంలో వర్తక ప్రముఖులు విదేశాలతో వర్తకం చేస్తూ కుబేరులతో సమంగా ఉండేవారు. గోలకొండలో అన్ని వస్తువులు దొరికేవి. గోలకొండ వజ్రాలకు పుట్టినిల్లు .విదేశాల నుండి వచ్చే సరుకులు బందరు రేవు ద్వారా గోల్కొండకు వచ్చేవి. విదేశీ వ్యాపారం చేసే వారిలో డచ్చి వారు ప్రధానంగా ఉండేవారు .ఈ వర్తకం గోల్కొండ పట్టణం ప్రధాన కేంద్రంగా తెలంగాణలో అంతా జరిగేది.ఇబ్రహీం కులీ కుతుబ్ షా కాలంలో తెలంగాణ ఈజిప్ట్ వలె ప్రపంచపు అంగడిలా ఉండేది. తుర్కిస్తాన్,అరేబియా, పారశీకము మొదలైన దేశాల నుండి వర్తకులు వచ్చేవారు.

15. కింది వానిలో ఒక ప్రశ్న కు వ్యాస రూప సమాధానాన్ని రాయండి. 1×4=4
(నాలుగు లేదా ఐదు ముఖ్యమైన అంశాలు ఉంటే పూర్తి మార్కులు ఇవ్వవచ్చు)

| | |
|---|---|
| విషయ వివరణ | 3మార్కు |
| భాష ,శైలి | 1/2మార్కు |
| అక్షర దోషాలు | 1/2మార్కు |

I. సంపాదకీయం చదివితే ఆ పత్రిక ఆలోచనా ధోరణిని, దృక్పథాన్ని తెలుసుకోవచ్చు అన్న మాట యథార్థం. కొన్ని పత్రికలు రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రతి పనిని సమర్థిస్తూ, ప్రజలకు ఆ ప్రభుత్వం పై సదవగాహన కలిగించేలా చేస్తాయి. ప్రభుత్వం ప్రకటించిన పథకాలను మెచ్చుకుంటూ రాయడం ద్వారా ప్రజలలో ఆ నాయకుని పట్ల సదభిప్రాయం కలిగి, తిరిగి ఆ రాజకీయ పార్టీ నాయకుల్ని ఎన్నుకునేలా ప్రేరేపిస్తాయి.కొన్ని పత్రికలు ప్రభుత్వ కార్యకలాపాలను, ప్రభుత్వం ప్రకటించిన పథకాలను అదేపనిగా విమర్శిస్తూ,ప్రజలకు ప్రభుత్వంపై దురభిప్రాయం కలిగేలా చేస్తాయి. అధికార ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగడం లేదని విమర్శిస్తాయి.కొన్ని పత్రికలు మాత్రం తటస్థ వైఖరిని అవలంబిస్తూ వాస్తవాలకు అద్దం పడతాయి. దీనిని బట్టి పత్రికల్లోని సంపాదయాలను చదివితే ఆ పత్రిక ఆలోచనా ధోరణులను, దృక్పథాన్ని అర్థం చేసుకోవచ్చని నా అభిప్రాయం.

II. దక్షిణ భారతదేశంలో గోల్కొండ పట్టణం ప్రసిద్ధి చెందింది. గోల్కొండ దుర్గం అంటే మూడు కొండలు. ఈ దుర్గానికి ఏడు మైళ్ళ కైవారము, 87 బురుజులు, ఎనిమిది దర్వాజాలు ఉండేవి. ఈ గోలకొండ నగరం నాలుగు మైళ్ళ వైశాల్యం కలిగి ఉంటుంది. గోలకొండ పట్టణ నిర్మాణ పథకానికి కర్త ఆజంఖాన్ అనే ఇంజనీరు. ఈ పట్టణాన్ని పెక్కు విభాగాలుగా విభజించి ,వారు వాటిని మొహల్లాలు అని పిలిచేవారు.గోల్కొండ నగరంలో జన సమర్దం ఎక్కువ. రాజభవనాలు పడమటి దిక్కున ఉండేవి. ఈ పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దడానికి కులీ కుతుబ్ షా పాదుషాలు మంచి శ్రద్ధ తీసుకున్నారు. ఇబ్రహీం కుతుబ్ షా ఈ పట్టణాన్ని అలంకార భూయిష్ఠంగా తీర్చిదిద్దాడు. పట్టణంలో నగీనా బాగ్ అనే అందమైన ఉద్యానవనం, షాహి మహలు ,దిల్ కుషా అనే రాజభవనాలు, యుద్ధభటులకు రెండు బారకాసులు ఉండేవి. అందమైన 'మిద్దెలతోటలు' ఉండేవి .ఉద్యాన వనాలకు నీటి సరఫరా ఏర్పాట్లు ఉండేవి.80 అడుగుల చుట్టుకొలత గల దొడ్డ బాల్బావా వృక్షం, దానిలో పెద్ద తొర్ర ఉండేది.గోల్కొండ పట్టణంలో 40 వేల ఇళ్లు, 2 లక్షల మంది ప్రజలు నివాసం ఉండేవారు.పట్టణ ప్రజలకు కటోరా హవుజు ద్వారా మంచినీరు సరఫరా

| | | | |
|---|---|---|---|
| | | ఏర్పాటు ఉండేది. బజార్లలో అన్ని వస్తువులు దొరికేవి.పట్టణంలోకి సరుకులు అన్ని బంజారా దర్వాజా గుండా వచ్చేవి. ఉమ్రావులు దర్జాగా డాబు సరిగా నగరంలో ఊరేగే వారు. ప్రజలందరూ భోగ లాలసులై ఉండేవారు. | |
| 16. | | కింది వానిలో ఒక ప్రశ్నకు వ్యాస రూప సమాధానాన్ని రాయండి<br>( రెండు ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఒక ప్రశ్న కు జవాబురాయాలి. నాలుగు లేదా ఐదు ముఖ్యమైన అంశాలు ఉంటే పూర్తి మార్కులు ఇవ్వవచ్చు). | 1×4=4 |
| | I. | వ్యాసుడు సకల విద్యలకు గురువు. ఒకరోజు మధ్యాహ్న వేళలో ఆయన శిష్యులతో కలిసి కాశీ నగరంలో బ్రాహ్మణవాడలలో భిక్షాటన కోసం వెళ్ళాడు. ఏవో కారణాలు చెప్పి, ఎవరు ఆయనకు బిక్ష పెట్టలేదు. ఆ రోజుకు ఉపవాసం ఉందామనీ, మరుసటి రోజు భిక్ష తప్పక దొరుకుతుందనీ, వ్యాసుడు నిశ్చయించాడు. ఈశ్వరుడి మాయ వల్ల మరుసటి రోజున కూడా ఎవరూ ఆయనకు భిక్ష పెట్టలేదు. వ్యాసుడు కోపంతో భిక్షాపాత్ర ను నడివీధిలో పగులగొట్టి, కాశీ వాసులకు మూడు తరాలపాటు ధనం, మోక్షం, విద్య లేకపోవు గాక అని శపించ బోయాడు. ఇంతలో పార్వతీదేవి ఒక సామాన్య స్త్రీ రూపంలో ఒక బ్రాహ్మణ గృహం వాకిట్లో ప్రత్యక్షమై, వ్యాసుని మందలించి తన ఇంటికి భోజనానికి రమ్మని ఆహ్వానించింది. అప్పుడు వ్యాసుడు" సూర్యుడు అస్తమిస్తున్నాడు. నాకు పదివేల మంది శిష్యులున్నారు. వారు తినకుండా నేను తినను. ఈరోజు కూడా నిన్నటి లాగే పస్తుంటాను" అన్నాడు. అప్పుడు పార్వతీదేవి నవ్వి "నీవు శిష్యులందరినీ నీ వెంట తీసుకొని రా. ఈశ్వరుడి దయతో ఎంతమంది వచ్చినా కావలసిన పదార్థాలు పెడతాను" అని చెప్పింది. వ్యాసుడు సరే అని, శిష్యులతో గంగలో స్నానం చేసి వచ్చాడు. పార్వతీదేవి వారికి ఎదురేగి స్వాగతం చెప్పి, భోజనశాలలో వారందరికీ భోజనం పెట్టింది. | |
| | II. | శుక్రాచార్యుడు బలి చక్రవర్తితో "ఓ రాజా! నీ వంశాన్ని ,రాజ్యాన్ని, తేజస్సును నిలుపుకో .ఈ వామనుడు విష్ణువు.ఇతడు మూడు అడుగులతో మూడు లోకాలనూ కొలిచే త్రివిక్రమ రూపం ధరిస్తాడు. బ్రహ్మాండం అంతా నిండిపోతాడు. కాబట్టి ఈ దానం చేయవద్దు .ఈ వామనుడిని పంపించి వెయ్యి"" అని చెప్పాడు. గురువు గారి మాటలు విన్న బలి చక్రవర్తి, గురువుగారితో" ఓ మహాత్మా! మీరు చెప్పింది నిజం. ఇదే గృహస్థ ధర్మం. ఏది అడిగినా ఇస్తానని చెప్పి, ఇప్పుడు ధనం పై దురాశతో లేదని చెప్పి పంపలేను. ఇచ్చిన మాట తప్పటం కన్నా పాపం లేదు. దాతకు తగినంత ధనం, మంచి ప్రతి గ్రహీత దొరకడం అదృష్టం.ఆచార్యా! పూర్వం రాజులున్నారు. వారికి రాజ్యాలు ఉన్నాయి. వారు గర్వపడ్డారు. వారెవ్వరూ సిరి సంపదలను మూట కట్టుకొని పోలేదు. ప్రపంచంలో వారి పేర్లు కూడా నేడు మిగులలేదు. శిబి చక్రవర్తి వంటి దాతలను నేటికీ ప్రపంచం మరువలేదు. ఎన్ని పుణ్య కార్యాలు చేసినా, విష్ణుమూర్తి దర్శనం అసాధ్యం. అటువంటి గొప్పవాడు వామనుడిగా మారి యాచిస్తే, నా వంటి వాడు తప్పక ఇవ్వాలి. నరకం వచ్చినా, బంధనం ప్రాప్తించినా, రాజ్యం పోయినా, మరణం సంభవించినా నా వంశం నశించినా సరే నేను ఆడిన మాట తప్పను. వచ్చిన వామనుడు త్రిమూర్తులలో ఎవరైనా సరే నా నాలుక వెను తిరగదు" అని బలి చక్రవర్తి శుక్రునితో చెప్పాడు.ఇంతలో బలి భార్య వింధ్యావళి బంగారు కలశంతో నీరు తెచ్చింది బలి వామనుడి రెండు పాదాలు కడిగి ,ఆ | |

నీటిని తన శిరస్సున చల్లుకున్నాడు .బ్రహ్మ ప్రీతిగా అతడికి మూడు అడుగుల నేలను దానం చేశాడు. అప్పుడు పంచ భూతాలూ, దశ దిశలూ బలి చక్రవర్తిని ప్రశంసించాయి.

| | | |
|---|---|---|
| 17. | కింది వానిలో ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి. | 1×6=6 |

| | |
|---|---|
| అన్వయం | 1 |
| అర్థాలు | 5 |

| | పద్యం -I | పద్యం -II |
|---|---|---|
| 1. | సురభిమల్లా= ఓ సురభి మల్ల భూపాలుడా! | వేద= వేదములలో |
| 2. | నీతి వాచస్పతీ= నీతి శాస్త్రమునందు దేవతల గురువైన బృహస్పతి యంత గొప్పవాడా! | పురాణ=పురాణములలో |
| 3. | ఔదలన్ = శిరస్సు నందు | శాస్త్ర= శాస్త్రములలో ప్రతిపాదింపబడిన |
| 4. | గురుపాద + ఆనతి= గురువుగారి పాదాలకు | పదవి =జ్ఞానమునకు |
| 5. | ఆనతి =మ్రొక్కుటయూ | నదవీయసి + ఐన= మిక్కిలి దూరంలో లేని |
| 6. | కేలన్= చేతి యందు | పెద్ద ముత్తైదువ =పెద్దదైన స్త్రీ( పురంధ్రి) |
| 7. | ఈగి= దాన గుణమునూ | కాశికా నగరం= కాశికా నగరము అనెడి |
| 8. | చెవులందున్ =చెవుల యందు | హాటక పీఠ =స్వర్ణపీఠము యొక్క |
| 9. | విన్కి= శాస్త్ర శ్రావణమునూ | శిఖా= శిఖరమందు |
| 10. | వక్త్రంబునన్= ముఖమునందు | అధిరూఢ= అధిరోహించి యున్న |
| 11. | స్థిర= స్థిరమైన | ఆ+ ఆదిమశక్తి= ఆ ఆదిశక్తి స్వరూపిణి |
| 12. | సత్య + ఉక్తి= సత్యమైన వాక్కునూ | హస్త సంజ్ఞా = చేతి సైగలతో |
| 13. | భుజంబులన్= భుజములందు | ఆదర =ఆదరముతో |
| 14. | విజయమునన్ = విజయమునూ | లీలన్= విలాసంతో |
| 15. | చిత్తంబునన్ =మనసు నందు | రత్న= రత్నములతో |
| 16. | సత్= చక్కని | ఖచిత =పొదుగబడిన |
| 17. | మనోహర =ఇంపైన | ఆభరణంబులు= నగలు |
| 18. | సౌజన్యము= మంచితనమునూ | ఘల్లు ఘల్లనన్= గల్లు గల్లు మని శబ్దం చేస్తుండగా |
| 19. | కల్గినన్= కలిగి ఉన్నట్లయితే | సంయమివరా= ఓ మునీశ్వరా! |
| 20. | బుధుండు =పండితుడు | ఇటు రమ్ము+ అని= ఇలా రమ్మని |
| 21. | సిరి= ఐశ్వర్యం | పిల్చెన్= పిలిచింది |
| 22. | లేక + ఐనన్= లేకపోయినా | |
| 23. | విభూషితుండు+ ఎ = అలంకరింపబడినవాడే | |
| 24. | అయి=అయి | |
| 25. | భాసిల్లున్ =ప్రకాశిస్తాడు. | |

| | | |
|---|---|---|
| 18. | కింది వానిలో రెండు ప్రశ్నలకు వ్యాస రూప సమాధానాన్ని రాయండి. | 2×4=8 |
| | ( నాలుగు ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. రెండు ప్రశ్నలకు జవాబులు రాయాలి.6 ముఖ్యమైన అంశాలు ఉంటే పూర్తి మార్కులు ఇవ్వవచ్చు. ) | |
| | I. రామలక్ష్మణులు సుగ్రీవునితో మైత్రి చేయాలని సుగ్రీవుడు ఉంటున్న ఋష్యమూక పర్వతం దగ్గరకు వచ్చారు. సుగ్రీవుడు రామలక్ష్మణులను చూసి, వాలి తన్ను చంపడానికి పంపిన వీరులని భయపడ్డాడు. రామలక్ష్మణుల గురించి తెలుసుకోమని తన మంత్రి హనుమంతుని సుగ్రీవుడు పంపాడు. హనుమ సన్న్యాసి రూపంలో రామలక్ష్మణుల దగ్గరికి వచ్చాడు. హనుమంతుడు సుగ్రీవుని గూర్చి రామలక్ష్మణులకు చెప్పి, తాను సుగ్రీవుని మంత్రిననీ, తన పేరు హనుమంతుడని చెప్పాడు. హనుమ మాటల్లోని నేర్పును రాముడు మెచ్చుకున్నాడు. హనుమతో లక్ష్మణుడు తమకు సుగ్రీవుని సాయం కావాలని చెప్పాడు. హనుమ రామలక్ష్మణులను తన భుజాలపై ఎక్కించుకొని, సుగ్రీవుని వద్దకు తీసుకువచ్చాడు. శ్రీరామ ,సుగ్రీవులు అగ్నిసాక్షిగా స్నేహితులయ్యారు. సుగ్రీవుడు రామునితో "ప్రాణ మిత్రులుగా ఉందాం" అని చెప్పి, తనకు వాలి భయం లేకుండా అభయం కావాలి "అన్నాడు .వాలిని చంపుతానని రాముడు మాట ఇచ్చాడు. సుగ్రీవుడు సీతను వెతికించడానికి, రావణుని చంపడానికీ రాముడికి సహాయం చేస్తానన్నాడు. రామసుగ్రీవులు ప్రాణమిత్రులు అయ్యారు. | |
| | II. సుగ్రీవుడు సీతాన్వేషణకై వానరులను అన్ని దిక్కులకూ పంపాడు. అంగదుని నాయకత్వం లో హనుమ, జాంబవంతుడు మొదలైన వీరులను దక్షిణ దిక్కుకు పంపాడు. తూర్పు, పడమర, ఉత్తర దిక్కులకు వెళ్లిన వానరులు వట్టి చేతులతో తిరిగివచ్చారు. అంగదుని నాయకత్వం లో దక్షిణ దిశకు బయలుదేరి వచ్చిన వానరవీరులు అణువణువూ వెతికారు. సుగ్రీవుడు ఇచ్చిన గడువు నెల పూర్తి అయ్యింది. అంగదుడు ఉత్సాహంతో ముందుకు కదులుదాము అన్నాడు. వారు ఋక్షబిలము అనే గుహ దగ్గరకి వచ్చారు. వానరులకు ఆకలి, దాహము పట్టుకుంది. అక్కడ స్వయంప్రభ అనే యోగిని దయతో వానరులు ఆకలి దప్పులు తీర్చుకున్నారు. ఆమె ప్రభావంతో, వారు సముద్ర తీరానికి చేరారు.వానరులు సీత జాడ తెలి శాకే సుగ్రీవుని కలుద్దాం అనుకున్నారు. వానరుల సంభాషణలో జటాయువు మాట వచ్చింది. జటాయువు సోదరుడు సంపాతి.సంపాతి తన దివ్య దృష్టిలో లంకను గురించి, వానరులకు చెప్పాడు. లంకకు వెళ్లాలంటే సముద్రాన్ని దాటాలి. అది ఎవరి వల్ల అవుతుందో అని వానరులు చర్చించుకున్నారు. హనుమంతుడు ఒక్కడే సముద్రాన్ని దాట గలడని చివరకు వారు నిశ్చయించారు. జాంబవంతుడు హనుమంతుడికి అతని శక్తి యుక్తులను గురించి తెలిపాడు. హనుమ తన బలాన్ని పుంజుకున్నాడు. దానితో హనుమ వానరులతో "నేను వేయి పర్యాయాలు మేరు పర్వతాన్ని చుట్టి రాగలను సముద్రాలను దాటగలను" అని చెప్పాడు. హనుమ మాటలకు జాంబవంతుడు ఆనందించాడు." నీ ధైర్యోత్సాహాలకు తగు విధంగా మాట్లాడావు .నీవు ఋషుల, గురువుల అనుగ్రహంతో సముద్రాన్ని దాటు .నీ రాక కోసం ఎదురు చూస్తూ ఉంటాం. మన వానరుల ప్రాణాలన్నీ నీపై ఆధారపడి ఉన్నాయి" అని జాంబవంతుడు హనుమకు చెప్పాడు.హనుమ తాను ఎగరడానికి మహేంద్రగిరి తగినదని నిశ్చయించుకుని అక్కడకు చేరాడు. మహేంద్రగిరి పర్వతం నుండి బయలుదేరి ఎన్నో అడ్డంకులను అధిగమించి సముద్రాన్ని లంఘించి లంకను చేరాడు. లంకంతా వెతికి చివరకు అశోక వనంలో ఉన్న సీతామాతను దర్శించాడు. | |

| | | | |
|---|---|---|---|
| | III. | రావణుడు ప్రయోగించిన శక్తి ఆయుధం లక్ష్మణుడి గుండెపై నాటుకుంది. లక్ష్మణుడు స్పృహ తప్పాడు. హనుమంతుడు రావణుడి వక్షస్థలంపై గుద్ది క్రిందపడేటట్లు చేశాడు. రాముడు హనుమ భుజాలపై కూర్చొని, రావణుడితో యుద్ధం చేసి, రావణుని ధనస్సును విరిచాడు .రావణుని కిరీటం నేలపై పడింది. రాముడు రావణునితో "యుద్ధంలో అలసిపోయావు. విశ్రాంతి తీసుకొని రా !నా బలం చూపిస్తా !"అన్నాడు. రాముడు కుంభకర్ణుని చంపాడు. లక్ష్మణుడు ఐంద్రాస్త్రంతో ఇంద్రజిత్తును చంపాడు. రావణుడు శక్తిని ప్రయోగించాడు. రాముడు దాన్ని ప్రార్థించాడు. లక్ష్మణుడు పడిపోయాడు. రాముని విలువిద్య ముందు రావణుడు నిలవలేక పరుగు తీశాడు. హనుమంతుడు ఓషధీ పర్వతాన్ని తెచ్చి, లక్ష్మణుడిని బ్రతికించాడు. ఇంద్రుడు రామునకు దివ్య రథాన్ని పంపాడు. రాముడు ఆ రథాన్ని ఎక్కి, రావణుడితో యుద్ధం చేశాడు. క్రమంగా రాముని ముందు రావణుడు నిలవలేకపోయాడు. రావణుని సారథి రథాన్ని  ప్రక్కకు మళ్ళించాడు. రావణుడు సారథి పై కోపించాడు. అగస్త్య మహర్షి రామునికి, ఆదిత్య హృదయం ఉపదేశించాడు.రాముడి బాణాలు తగిలి రావణుని తలలు తెగిపడ్డాయి.కానీ తిరిగి మొలుస్తున్నాయి. రామ రావణ యుద్ధానికి సాటి  రామ రావణ యుద్ధమే.మాతలి బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించమని రామునికి సూచించాడు. రాముని బ్రహ్మాస్త్రంతో రావణుడు మరణించాడు. | |
| | IV. | రావణుడు ప్రయోగించిన శక్తి ఆయుధం లక్ష్మణుడి గుండెపై నాటుకుంది. లక్ష్మణుడు స్పృహ తప్పాడు. హనుమంతుడు రావణుడి వక్షస్థలంపై గుద్ది క్రిందపడేటట్లు చేశాడు. రాముడు హనుమ భుజాలపై కూర్చొని, రావణుడితో యుద్ధం చేసి, రావణుని ధనస్సును విరిచాడు .రావణుని కిరీటం నేలపై పడింది. రాముడు రావణునితో "యుద్ధంలో అలసిపోయావు. విశ్రాంతి తీసుకొని రా !నా బలం చూపిస్తా !"అన్నాడు. రాముడు కుంభకర్ణుని చంపాడు. లక్ష్మణుడు ఐంద్రాస్త్రంతో ఇంద్రజిత్తును చంపాడు. రావణుడు శక్తిని ప్రయోగించాడు. రాముడు దాన్ని ప్రార్థించాడు. లక్ష్మణుడు పడిపోయాడు. రాముని విలువిద్య ముందు రావణుడు నిలవలేక పరుగు తీశాడు. హనుమంతుడు ఓషధీ పర్వతాన్ని తెచ్చి, లక్ష్మణుడిని బ్రతికించాడు. ఇంద్రుడు రామునకు దివ్య రథాన్ని పంపాడు. రాముడు ఆ రథాన్ని ఎక్కి, రావణుడితో యుద్ధం చేశాడు. క్రమంగా రాముని ముందు రావణుడు నిలవలేకపోయాడు. రావణుని సారథి రథాన్ని  ప్రక్కకు మళ్ళించాడు. రావణుడు సారథి పై కోపించాడు. అగస్త్య మహర్షి రామునికి, ఆదిత్య హృదయం ఉపదేశించాడు.రాముడి బాణాలు తగిలి రావణుని తలలు తెగిపడ్డాయి.కానీ తిరిగి మొలుస్తున్నాయి. రామ రావణ యుద్ధానికి సాటి  రామ రావణ యుద్ధమే.మాతలి బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించమని రామునికి సూచించాడు. రాముని బ్రహ్మాస్త్రంతో రావణుడు మరణించాడు. | |
| | | *********************** | |